
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
మంగళవారం 1 జూలై 2025
పేజీలు 8



# వసూల్ రాజా...

▶▶ నెలకు రూ.20 లక్షలు టార్గెట్‌గా డ్యూటీ ▶▶ అదనపు ఆదాయంపై అమితమైన ఆసక్తి
▶▶ మీడియేటరుగా ఓ ప్రజా ప్రతినిధి ▶▶ అన్నీ తెలిసినా మనోడే అని వదిలేస్తున్న ఉన్నతాధికారి

రాజంపేట రూరల్ ప్రజలకు సేవలు అందించాల్సిన ఓ అధికారి ఆ బాధ్యతను విస్మరించాడు. ఆదాయమే పరమావధిగా ఓ ప్రజా ప్రతినిధి నీ మీడియేటరుగా పెట్టుకున్న ఆయన ఎవరు ఏ పని మీద వచ్చినా వాళ్ల వద్ద డబ్బు గుంజడమే ధ్యేయంగా దూసుకెళ్తున్నాడు. ఈ విషయం అందరికీ తెలిసినా తగ్గేదే లేదన్నట్టుగా అదే దారిలో పయనిస్తున్నాడు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి పోయినప్పటికీ  కొన్ని కలిసి రావడంతో ఉన్నతాధికారి చర్యలు తీసుకోలేక పోతున్నట్టు సమాచారం. అంటే కర్ణుడిని కవచకుండలాలు కాపాడితే ఈయనకు ఉన్నతాధికారి అండదండలే కవచమై కాపాడుతోంది.



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్ :** పని కావాలంటే పైసలు ఇవ్వాల్సిందే.ఆది న్యాయ మా అన్యాయమా అనేది అవసరం లేదు.ఎవరు ఎక్కువ ఇస్తే వారికి మద్దతు ఇవ్వడం ,ఎవరు ఎలా పోయినా పర్వాలేదు నాకు వచ్చే ఆదాయం వస్తే చాలు అనే ఒక అధికారి వలన అక్కడికి వెళ్ళాలంటే పర్సు గట్టిగా ఉండాలని,ఆయనను పట్టుకుంటే అన్ని సక్రమం అయి పోతాయని ప్రజలు కోడై కూస్తున్నారు.ఒక ప్రజా ప్రతినిధి నీ పావుగా వాడుకుంటూ ఈయన గారి టార్గెట్ నేల కు 20 లక్షలు గా లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని దోచుకోవడం మే పరవాదిగా పనిచేస్తున్నారని విమ ర్శలు ఉన్నాయి.అయితే ఎన్ని చేసిన ఉన్నతాధికా రుల అండదండలు పుష్కలంగా ఉండడం తో అయ్య గారి ఆటలు లక్షల్లో సాగుతున్నాయి.మరి ఇంతలా ప్రజల జేబులకు చిల్లు పెడుతూ తన అవినీతి నీ కొనసాగిస్తున్న అధికారి అసలు బాగో తం అతి త్వరలో బట్టబయలు కానున్నది సమాచా రం. ఇప్పటికే ఉన్నతాధికారులు ఈయన వసూల్ పై దృష్టి సారించి ఈ వసూల్ రాజాగోడుతమకు తప్పిం చాలని పలువురు బాధితులు తెలియజేస్తున్నారు.



# లోకేష్‌తో చమర్తి

✦ రాజంపేటలో టిడిపి బలోపేతానికి చర్యలు తీసుకోండి
✦ నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి.

**రాజంపేట ,మేజర్‌న్యూస్ :** గుంటూరు టిడిపి కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబుని రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు మర్యాదపూర్వకంగా కలి శారు. ఆదివారం మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశంలో నారా లోకేష్ బాబు చమర్తిని ఆత్మీయంగా పలకరించి రాజంపేటలో జూలై రెండవ తేదీ నుంచి జరగబోయే సుపరిపాలన మొదటి అడుగు ప్రతి ఇంటికి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు సవివరంగా తెలియజేయాలని చెప్పడం జరిగినది.అలాగే రాజంపేట నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి కృషి చేయాలని సూచించడం జరిగింది.

# అందరిదీ ఒకే జెండా పసుపు జెండా



○ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు
○ తెలుగుదేశం పార్టీలో వర్గ విభేదాలు లేకుండా కలిసి పని చేస్తాం
○ చమర్తి ఆధ్వర్యంలో కలసి నడుస్తాం ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లు

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్:** మాది పసుపు జెండా ,మా అందరిది ఒకటే జెండా అంటూ ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లు చాటి చెప్తున్నారు. సోమవారం ఒంటిమిట్ట మండలం మాధవరం గ్రామపంచాయతీ లో ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించి తెలుగుదేశం పార్టీలో వర్గ విభేదాలు లేకుండా కలసి పనిచేయాలని ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లకు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జూలై రెండవ తేదీ నుంచి జరగబోయే సుపరిపాలన మొదటి అడుగు ప్రతి ఇంటికి తెలుగుదేశం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు సవివివరంగా తెలియజేయాలంటే ఒంటిమిట్ట మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ ఏకతాటిపైకి వచ్చి, ప్రతి గ్రామంలో నెలరోజులపాటు ఇంటింటికి తిరిగి మొదటి ఏడాదిలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, మనందరం టిడిపి పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని,

మిగతా 2లో

## అంగళ్లు శివారు ప్రాంతంలో

# ఘోరరోడ్డు ప్రమాదం

➦ ముగ్గురు మృతి,12 మందికి గాయాలు
➦ మూడు కుటుంబాల్లో అలముకున్న విషాదఛాయలు
➦ ప్రమాదస్థలంలో మిన్నంటిన రోదనలు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలోని చెన్నామర్రిమిట్ట వద్ద ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది.వారంత వ్యవసాయం, కూలీనాలీ చేసుకుంటూ జీవనం గడిపే కుటుంబాలు.రెండు కుటుంబాల్లోని ఇద్దరు పిల్లలు ఇటీవలే పదోతరగతి పాసై ఇంటర్ (పీయూసీ)లో చేరారు.అందరూ వెంకన్నదర్శనం కోసం తిరుమల వెళ్లాలనుకున్నారు.ఒకే గ్రామం వారు,దగ్గరి బంధువులు కావడంతో మూడు కుటుంబాలకు చెందిన 14 మంది సభ్యులు టెంపో ట్రావెలర్ ను మాట్లాడుకుని శనివారం తిరుమలకు బయల్దేరారు.రెండురోజుల పాటు సరదాగా గడిపి, ఏడుకొండల స్వామి వెంకటేశ్వరుని దర్శనం చేసుకుని,సోమవారం వేకువ జామున తిరుగు ప్రయాణం అయ్యారు.మార్గమధ్యంలోని కురబలకోట మండలం,చెన్నామర్రి మిట్ట వద్ద ఉదయం 6 గంటల సమయంలో కంటైనర్ లారీ వీరి టెంపో ట్రావెలరును ఢీకొంది.ఈ ప్రమాదంలో ఒక్కో కుటుంబంలో ఒక్కొక్కరు చొప్పున ముగ్గురు మృత్యువాత పడ్డారు.ఈ సంఘటన మూడు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది.ఈ హృదయ విదారక సంఘటన




మిగతా 2లో

# అంగళ్లు శివారు ప్రాంతంలో ఘోరరోడ్డు ప్రమాదం





సోమవారం కురబలకోట మండలంలో జరిగింది. ముదివేడు పోలీసులు,బాధితుల కథనం మేరకు కర్ణాటక రాష్ట్రం బాగేపల్లికు చెందిన ఒక కుటుంబంలోని నరసింహారెడ్డి (49),రూప(42),మేఘర్ష్ (17), ఆదర్శ(15),మరో కుటుంబానికి చెందిన రామచంద్ర (53),కళావతి(40),అశోక్(30), దర్శన్(20), శ్రావణి (25), హేమంత్ (13),ఇంకొక కుటుంబానికి చెందిన శివప్ప(44),సునందమ్మ(38) చైత్ర (19),చరణ్(17)లు అదే ప్రాంతానికి చెందిన మంజునాథ (48)కు చెందిన టెంపో ట్రావెలరులో శనివారం రాత్రి దైవదర్శనార్థం తిరుమలకు బయల్దేరారు.ఆదివారం స్వామివారి దర్శనం చేసుకొని రాత్రంతా దైవసన్నిధిలో గడిపి సోమవారం వేకువ జామున తిరుగు ప్రయాణమయ్యారు. మార్గ మధ్యంలోని కురబలకోట మండలం,అంగళ్లు దాటగానే చెన్నామర్రిమిట్ట మీద ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీ వీరి టెంపోను ఢీకొని వెళ్లిపోయింది.ఈ ప్రమాదంలో టెంపో ట్రావెలర్ నుజ్జునుజ్జు కావడంతో సంఘటనా స్థలంలోనే శ్రావణి,మేఘర్ష్,చరణ్ మృత్యువాత పడ్డారు. మిగతా వారంతా తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు బాధితులను 108లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వీరిలో డ్రైవర్ మంజునాథ్, నరసింహారెడ్డి, రూప,ఆదర్శల పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగళూరుకు తరలించారు. మిగతా వారిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలోనే చేర్చి చికిత్స అందిస్తున్నారు. నర్సింహారెడ్డి కుటుంబంలో మేఘర్ష్,రామచంద్ర కుటుంబంలోశ్రావణి,శివప్పకుటుంబంలోచరణ్ మృత్యువాత పడడంతో తీవ్ర విషాదం నెలకొంది.ఈ మేరకు ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ఇంటర్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు మృత్యువాత :** చనిపోయిన ముగ్గురిలో శ్రావణికి వివాహం కాగా,మేఘర్ష్,చరణ్ ఇద్దురు ఇటీవల పదో తరగతి పాసై ఇంటర్ (పీయూసీ)లో చేరారు.ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

**ఫోన్‌లో పరామర్శించిన మంత్రి మండిపల్లి :** ప్రమాద విషయం తెలియగానే రాష్ట్ర యువజన క్రీడలు,రవాణా శాఖా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.వెంటనే మదనపల్లె వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని అదేశిమచారు.

**ఎమ్మెల్యే తనయుడు జునైది అక్బరీ పరామర్శ :** సంఘటన విషయం తెలియగానే మదనపల్లె ఎమ్మెల్యే తనయుడు టీడీపి యువ నాయకుడు జునైది అక్బరీ ఆస్పత్రికి చేరుకుని బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అన్ని విధాలా అదుకుంటామని ధైర్యం చెప్పారు.

**సంఘటనపై ఆరా తీసిన డిఎస్పీ :** ప్రమాద విషయం తెలియగానే డిఎస్పీ మహేంద్ర,రూరల్ సిఐ సత్యనారాయణ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేశారు.డిఎస్పీ క్షతగాత్రులతో మాట్లాడి జరిగిన సంఘటనను ఆరా తీశారు.వెంటనే మృతదేహాలకు పంచనా మా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## అందరిదీ ఒకే జెండా పసుపు జెండా

(మొదటి పేజీ తరువాయి)

నాయకులకు కార్యకర్తలకు హితబోధ చేశారు. కార్యకర్తలు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో మేము తెలుగుదేశం పార్టీ తరపున మన రాష్ట్ర రథసారథి చంద్రబాబునాయుడు సారథంలో రాజంపేట నియోజకవర్గంలో రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో కలసి నడుస్తామని చమర్తికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, ఏ వన్ కాంట్రాక్టర్ రమణ, శివారెడ్డి, హరినాథ రెడ్డి, శ్రీహరి, భోగా శంకరయ్య, శ్రీనివాసరాజు, మధుసూదన్, సుబ్రహ్మణ్యం, బొడిచర్ల శ్రీనివాసులు, హుస్సేన్ పీరా, మల్లీ, వెంకటేశ్వర్లు, సాలె రమణ, అనిల్ రెడ్డి, బాబ్జి, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇంటికే వెళ్లి చెక్కులు అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మీ

రైల్వేకోడూరు,మేజర్ న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చెందిన పలు గ్రామాలలో అనారోగ్యంనుండికోలుకున్నా కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 12,40,050/- ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కులను ఆదివారం ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మీ గ్రామాలలో పర్యటించి స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూఅనారోగ్యానికి గురై ఆర్థికంగా ప్రభుత్వం నుండి సహాయం అందించడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనేక పేద కుటుంబాలకు ప్రాణాధారమైన ఆర్థిక సహాయం అందుతుంది. అని పేర్కొన్నారు. ముక్కా వరలక్ష్మీ మాట్లాడుతూఇలాంటి పథకాల వల్ల పేదవారి ముఖాల్లో వెలుగు కనిపిస్తుంది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ఆకేపాటి ప్రతాపరెడ్డి, నాగవరం గ్రామ ప్రజలు కుటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు బాధ్యతగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి – అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్



**రాయచోటి,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రజా విజ్ఞప్తులను నిశితంగా పరిశీలించి సమస్యలను ఎప్పటికప్పుడు బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవా రం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అత్యంత ప్రాధాన్యతతో జవాబుదారితనంతో పరిష్క రిం చాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన ఫిర్యాదులపైకూడా ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంపై సీఎంఓ కార్యాలయం నేరుగా పర్య వేక్షిస్తున్న నేపథ్యంలో ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా సమస్యలను పరిష్కరించాల న్నారు. ప్రతి సమస్యకు సంబంధించిన పరిష్కారంతోపాటు ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ ను కూడా ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తోందని... ఈ విషయాన్ని గుర్తెరిగి అధికారులందరూ ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే బియాండ్ ఎస్ఎల్ఏ ఉన్న దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాల న్నారు. సమస్యల పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**అర్జీదారులకుస్నాక్స్,వాటర్‌బాటిల్,టీసౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్:** ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌక ర్యాలను కల్పించారు.అర్జీదారులుఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు :** గాలివీడు మండలం యల్లంపల్లి గ్రామ నివాసినూలివీడు శ్రీనివాసులు తన తల్లిగారు కుర్రబోతుల రెడ్డమ్మ 18.12.2024న తేదిన మరణించిందని.... ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేయించాల్సిందిగా కోరుతూ కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. సదుం మండలం 79ఏ చింతమాకు లపల్లి పంచాయతీ పరిధిలోని మటుకుపల్లి కు చెందిన వై. వెంకటరమణ తాను ఒంటరి వాడను నాబ్రతుకు జీవనాధారం కొరకు మరియు బియ్యం కార్డు మరియు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ కలెక్టర్‌కు దరఖాస్తును సమర్పించుకున్నారు.సుండుపల్లి మండలం, పెద్దినేని కాలువ గ్రామం పంచాయతీ పరిధి లోని బండకాడ ఈడిగపల్లి కు చెందిన ఎస్. కార్తీక్ రేషన్ కార్డు మరియు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్‌కు విన్నవించు కున్నారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్‌డిసి రాఘ వేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# మొహరం పండగ సంతోషంగా అందరూ కలిసి చేసుకోవాలి : సిఐ వరప్రసాద్





**వీరబల్లి మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న మొహరం పండగని ఎటువంటి ఇబ్బందులు జరగకుండా పండగ జరుపుకోవాలని సీ.ఐ .వరప్రసాద్ తెలిపారు. మండలంలో చాందిని బండ్లుగాని .డీ.జేగాని. డాన్స్ ప్రోగ్రామ్‌గాని అసాంఘిక కార్యకలాపాలను చట్ట విరుద్ధంగా వ్యతిరేకిచ్చి చేసినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడును అని అన్నారు. మీరు ఎటువంటి కార్యక్రమాల కైనా పోలీసు వారిని సంప్రదించి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరసింహారెడ్డి .వారి సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నాటు సారా రహిత గ్రామాలుగా వత్తులూరు వడ్డేపల్లి, రోళ్ళ మడుగు





**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలంలోని వత్తలూరు వడ్డేపల్లి పుల్లంపేట మండలం రోళ్ళ మడుగు గ్రామపంచా యతీలను నాటుసార రహిత గ్రామాలను గ్రీన్ విలేజ్ గా ధ్రువీకరించడం జరిగిందని రాజంపేట ఎక్సైజ్ సీఐ మల్లికా పేర్కొన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ అన్నమయ్య జిల్లా వారి ఆదేశాల మేరకు మధ్య నిషేధం మరియు రాజంపేట స్టేషన్ పరిధిలోని వత్తలూరు వడ్డేపల్లి గ్రామాన్ని మండల గ్రామ రెవెన్యూ మహిళ పోలీస్ గ్రామ కమిటీ సభ్యులు అటవీ శాఖ బీట్ అధికారి స్వయం సహాయ సహకారంతో కొన్నినెలలుగానాటుసారారహిత గ్రామముగా మార్చుటకు విస్తృతంగా దాడులు జరిపి నాటు సారా త్రాగడం వలన కలిగే అనర్థాలపై చట్టాలపై అవగాహన కల్పించి పాత ముద్దాయిలను అనుమానితులను బైండోవర్ చేయడం ద్వారా గ్రామం నందు పూర్తి స్థాయిలో నాటు సారాను అరికట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామం నందు నాటు సారాతయారీరవాణాఅమ్మకములులేకుండాప్రశాంతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ మల్లికా, ఎస్సై సుధాకర్, వత్తలూరు సర్పంచ్ పాపినేని,అధికారులు మరియు ప్రభుత్వ అధికారులు, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది, రోళ్ళ మడుగు సర్పంచ్ వెంకట రామయ్య నాయుడు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ ఉద్యోగులకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి, మేజర్ న్యూస్ :** రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన మదనపల్లి హెచ్ఎన్ఎస్-ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ దైవాదీనం లను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఘనంగా సన్మానించారు.సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం పదవీ విరమణ పొందిన మదనపల్లి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ దైవాదీనంలకు కలెక్టర్ శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా రెవిన్యూ అధికారి మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, తాసిల్దార్ నరసింహ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ, పదవీ విరమణలు సర్వసాధారణమని, రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తిస్తూ మదనపల్లి హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ దైవాదీనంలు ప్రజలకు విస్తృత సేవలు అందించారన్నారు. రెవెన్యూ సేవలు అందించడంతోపాటు 2024 సాధారణ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుచోటుచేసుకోకుండాఎన్నికల ప్రక్రియను విజయవంతంగానిర్వహించారన్నారు.ప్రభుత్వపథకాలనుప్రజలకు పూర్తి స్థాయిలో అందించడంలో రెవెన్యూ శాఖ ప్రధానమైందన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు మిగతా శాఖలనుకూడాసమన్వయంచేసుకుంటూవిధులునిర్వర్తించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం కలెక్టర్ హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీకలెక్టర్‌రాఘవేంద్ర,ల్యాండ్‌సెక్షన్ సూపరింటెండెంట్ తాసిల్దార్ దైవాదీనంలనుకలెక్టర్ శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.



# రైతులు ఆధునిక పద్ధతులను అలవర్చుకోవాలి

### రైతులకు కిసాన్ డ్రోన్ల పంపిణీ



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి రైతులుఆధునికపద్ధతులనుఅలవర్చు కోవాలని, టెక్నాలజీని వాడుకుంటూ వ్యవసాయ పద్ధతులను ఆధునికరించు కోవాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ శాఖ జెడి శివ నారాయణ, ఏడి శ్రీలత తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా రైతులకు డ్రోన్ల పంపిణీ కార్యక్రమం చేపడుతుందని, సదరుడ్రోన్లనువినియోగించుకొని సక్రమమైన పద్ధతులలో వ్యవసాయం చేయడం ద్వారా రైతులుమంచిలాభాలను ఆర్జించవచ్చని వారు తెలియజేశారు. డ్రోన్లను రాష్ట్ర ప్రభుత్వం 80% సబ్సిడీతో రైతులకు అందజేస్తుందని వారు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడిసహకారంతోఈకార్యక్రమం కొనసాగుతూఉందని,రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలోకెనరాబ్యాంక్ మేనేజర్ మస్తాన్ పాల్గొని సదరు పథకంపై బ్యాంకు ద్వారా చేపట్టవలసిన పనులను రైతులకు శీఘ్రంగా చేపడతామని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశసేవకు పునరంకితం కావాలి

### - ఆర్మీకి ఎంపికైన శ్రీనివాసుకు ఎమ్మెల్యే సూచన



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని కోటావూరు పంచాయతీ, కాండ్లమడుగు క్రాస్ అమరనారాయణ పురంలో కృష్ణకుమార్ కుమారుడు శ్రీనివాస్ ఇండియన్ అర్మ్‌డ్ ఫోర్స్ కు ఎంపిక య్యాడు. ఇటీవల ట్రైనింగ్ పూర్తిచేసుకున్న అనంతరం విధుల్లో చేరే నేపథ్యంలో అమ్మవారికి మొక్కుబడి తీర్చుకొని విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు,వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలతో కలసి హాజరయ్యారు. మండలానికి చెందిన యువకుడు శ్రీనివాస్ ఆర్మీకి ఎంపిక కావడం శుభపరిణామమన్నారు.దేశసేవకు నిస్వార్ధంగా పనిచేసి మండలం, నియోజకవర్గం, తల్లిదండ్రుల కీర్తిప్రతిష్టలు పెంచాలని ఆకాంక్షించారు.

# మండల కమిటీ ఎన్నికలు పారదర్శకంగా త్వరగా చేపట్టండి

### నియోజకవర్గ పరిశీలకుడు సోమశేఖర్

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలో చేపట్టిన టిడిపి సంస్థ గత ఎన్నికల ప్రక్రియ మండల కమిటీ పరిశీలకులు పారదర్శకంగా చేపట్టి త్వరగా పూర్తిచేయాలని తంబళ్లపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వల్లెపు సోమ శేఖర్ సూచించారు. సోమవారం పార్టీ ప్రధాన కార్యాలయంలో తంబళ్లపల్లె, బి కొత్తకోట, ములకలచెరువు, పెద్దమండెం టిడిపి మండల కమిటీ పరిశీలకులతో ఆయన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన ఇంతవరకు నాలుగు మండలాలలో పరిశీలకులు జరిపిన ఎన్నికల ప్రక్రియ విధి విధానాలు, కార్యకర్తల మనోభావాలు, వారి అభిప్రాయాలు సేకరించిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.తెలుగుదేశంపార్టీ క్రమ శిక్షణకుమారుపేరనిపార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావుల సూచనల మేరకు మండల ఎన్నికల పరిశీలకులు క్షేత్రస్థాయిలో పార్టీ సీనియర్లుతో బాటుయువత, మహిళలు అభిప్రాయాలు తీసుకోవాలని అభిప్రాయ సేకరణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా సమావేశాలలోటిడిపికుటుంబ సభ్యులు మధ్య విభేదాలుపొడచూపితే ఇరువర్గాలతో చర్చించి సామరస్యంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండలటిడిపి ఎన్నికల పరిశీలకులు రెడ్డప్ప, శ్రీనివాసులు,రెడ్డిశేఖర్,సీతప్పలు పాల్గొన్నారు.



# తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

✦ ఈశ్వరయ్య, నాగ మునిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ✦ నిజ నిర్ధారణ కమిటీకి గుర్తింపు ఏదీ

✦ ఎస్పీ కార్యాలయం ఎదుట మీడియాతో వాపోయిన సుజన కుటుంబ సభ్యులు





**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** తన కుమార్తె మృతి విషయంలో తప్పుడుప్రచారాలు చేస్తున్నారని, అటువంటి వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని మిట్టవాండ్ల పల్లికు చెందిన ఉత్తయ్య సోమవారం నాడు ఎస్పీ కార్యాలయం ఎదుట మీడియాతో వాపోయారు. ఈనెల 11వ తేదీన నా రెండవ కుమార్తె సుజన ఆ ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందన్నారు. నా కుమార్తె మృతికి కారణమైన తారకరత్న పై రాయచోటిపోలీస్‌స్టేషన్ లో కేసు నమోదు అయిందన్నారు. తారకరత్న పలుమార్లు నా పై దూషణకు దిగడం, నన్ను బెదరిం చడము నా కుటుంబసభ్యులను, నిన్ను చంపుతానని బెదరించడం జరిగినదన్నారు. అలాగే తారకరత్న తల్లి మా అక్క మంగమ్మతో నీ తమ్ముళ్ళను, నిన్ను, నీకొడుకునుచంపుతామనిబెదిరించారన్నారు. ఈచర్యలతో భయాందోళన చెంది, ఒత్తిడికి గురైన నా కుమార్తె సుజన ఆత్మహత్య చేసుకున్నదన్నారు. ఈ బాధలో నేను ఉండగా 18వ తేదిన పౌరహక్కుల సంఘము అని చెప్పి ఈశ్వరయ్య, దేవపట్ల నాగముని అను వ్యక్తులు వచ్చి నాతో, నా కుటుంబ సభ్యులతో మాట్లాడి ఫోటోలు దిగి నీకు అన్యాయం జరిగిందని, నీకు న్యాయం చేస్తామని చెప్పి వెళ్లారని తెలిపారు. కానీ 4 రోజుల తర్వాత నిజ నిర్ధారణ కమిటి పేరుతో నా కూతురు వ్యక్తిత్వం మంచిది కాదని, మా కుటుంబ కలహాల వల్లనే నా కూతురు చనిపోయిందని, తారకరత్నకు ఎటువం టి సంబధములేదని దినపత్రికలలోవాట్సప్,ఫేస్‌బుక్‌లలోతప్పుడుకథనాలుప్రచురించడము జరిగిందన్నారు. మేము నిజనిర్ధారణ కమిటీ సభ్యులకు చెప్పింది వేరు కమిటీ సభ్యులువార్తాపత్రికలు,వాట్సాప్‌గ్రూపులలో చెప్పిన విషయాలు వేరే అని తెలిపారు. పైగా మా కుటుంబసభ్యులు రజిత, నా భార్య ఉరి వేసుకోవడానికితాడుఇవ్వమంటావా, వాస్మాయిల్ ఇవ్వమంటావా అని నాకూతురుతోఅన్నట్టుఅసత్యకథనాలు, ప్రచారాలు వ్యాప్తి చేస్తూకేసును తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. అంతేకాకుండా దేవపట్ల నాగముని మేనత్త మనవడే ఈ తారకరత్న అన్నారు. నేరస్తులను ఈ కేసునుండి తప్పించడానికికుట్రలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా ఎస్పీ దొర ఈ కేసును సమగ్రంగా, నిస్పక్షపాతంగా విచారించి నేరస్తు లకు కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈకేసుకు సంబధించినతప్పుడుప్రచారాలుచేస్తూనాకు,నాకుటుంబ సభ్యులఆత్మగౌరవానికిభంగంకలిగిస్తున్నఈశ్వరయ్య,దేవపట్ల నాగము నిలపైచట్టపరమైనచర్యలుతీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండాఈనిజనిర్ధారణకమిటీకి ప్రభుత్వ గుర్తింపు ఉందా అని ప్రశ్నించారు. నాకు, నా కుటుంబ సభ్యులకు వారి నుండి ప్రాణహాని ఉందన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా పివిఎన్ మాధవ్

పోతు గుంట రమేష్ నాయుడు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల భాగంగా రాష్ట్ర అధ్యక్షులుగా ఐదు సెట్లు నామినేషన్ ఒకే ఒక వ్యక్తి పేరు మీద పడడం వేరొకరు ఎవరు పోటీలో లేకపోవడం వారిని ఏకగ్రీవంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా రాష్ట్ర ఎన్నికల అధికారి పిసి మోహన్ మరియు పాక వెంకట సత్య నారాయణ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడునూతనరాష్ట్రఅధ్యక్షునికి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పివిఎన్ మాధవ్ ఏబీవీపీలో విద్యార్థి నాయకుడిగా బీజేవైఎం లో యువ నాయకుడిగా పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎమ్మెల్సీగా ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు, పార్టీ నిబద్ధత పట్ల క్రమశిక్షణతో అంకుటిత దీక్షతో పని చేస్తున్న ఒక సాధారణ కార్యకర్తను రాష్ట్ర అధ్యక్షులుగా బిజెపి అధిష్టానంఎన్నుకోవడం ఇది మంచి శుభ పరిణామం అని వారన్నారు పివిఎన్ మాధవ్ పోతుకుంట రమేష్ నాయుడు ఏబీవీపీలో నుండి కలిసి పని చేస్తున్నారు ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకుడు నూతన రాష్ట్ర అధ్యక్షుడు అవ్వడం చాలా అభినందనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ జిల్లా ఇంచార్జ్ నర్సింగరావు పాల్గొన్నారు.

# ఈసెట్ కౌన్సిలింగ్ పై జగన్ మాటలు హాస్య పదం

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** ఈసెట్ కౌన్సిలింగ్‌పై జగన్ మాట్లాడటం హాసిస్పదంగా ఉందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. సోమవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో ఈసెట్ కౌన్సెలింగ్ 2022 సెప్టెంబరు జరిగిందని 2023లో జులై ఆఖరుకు కౌన్సెలింగ్ పూర్తి చేశారు అని అన్నారు గతంలో ఈసెట్ కౌన్సెలింగ్ ఎప్పుడు నిర్వహించారో వైఎస్ జగన్ కు తెలియదని ఎద్దేవా చేశారు. ఈసెట్ కౌన్సెలింగ్ నిర్వహణపై విమర్శించడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర విద్య శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ విద్య వ్యవస్థ ను గాడిలో పెట్టడం జరిగింది అన్నారు. జగన్ పాలనలో విద్యను వింత విద్యగా మార్చేసి నీతి అయోగ్ నివేదిక ప్రకారం మూడో స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 19వ స్థానానికి దిగజార్చాడుని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసి ఓర్వలేక ఇలాంటి ఆరోపణలు చేయడం తగదు ఉన్నారు. ఈ సమావేశంలో నాయకులుపాండురాజు, శివప్రసాద్, సాయిరాజు, హరి పాల్గొన్నారు.

# కంప్యూటర్లు వితరణ



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం టి.కమ్మ పల్లి గ్రామపంచాయతీ ఎగువరెడ్డి పల్లి గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు కుప్పాల రామకృష్ణయ్య,వారికుమారుడు శివశంకర్ ప్రసాద్‌టి.కమ్మపల్లి పంచాయతీ లోని ఐదు ఎలిమెంటరీ స్కూలులకు ఎగువ రెడ్డిపల్లి అరుంధతివాడ, ఎగువరెడ్డిపల్లి, బలిజపల్లి కృష్ణంపల్లి, ఎస్.టి.వి నగర్ కాలనీలకు కంప్యూటర్లను దాదాపు లక్షా యనభై వేల రూపాయలు విలువ చేసే సామగ్రిని వితరణ చేశారు. ఈకార్యక్రమంలోమండల విద్యాశాఖ అధికారి చక్రధర్ రాజు, నాగ తిరుమలరావు, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్ర శేఖర్ నాయుడుపాల్గొనివారు మాట్లాడుతూఈవిధంగాపాఠశాలలో విద్యార్థుల కొరకు కం ప్యూటర్లను వితరణ చేయడం, గొప్ప విష యమని, అలాగే గ్రామస్తులు అందరూ గవర న్మెంట్ పాఠశాలలో పిల్లలను చదివించేదానికికృషిచేయాలని, గవర్నమెంట్ స్కూల్లోచదివినవిద్యార్థులకురాబోయే రోజుల్లో ఉద్యోగ అవకాశాలు కూడా మెండుగా ఉంటాయనితెలియ జేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులుకొమ్మశివ,ఆనంద్, గ్రామస్తులు కొండేటి చంగయ్య, పటం వెంకటేష్, పటం చలమయ్య,కుప్పాల సుబ్బరాయుడు, కుప్పాల శ్రీహరి, పసుపులేటి రవి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## వైకాపా ప్రభుత్వ హయాంలోనే విద్యారంగం నాశనం

✦ ఈ సెట్ కౌన్సిలింగ్‌పై జగన్ రెడ్డి ఎక్స్ ప్రకటన హాస్యాస్పదం

✦ టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్

**మదనపల్లె ,మేజర్‌న్యూస్ :** వైకాపా ప్రభుత్వ హయాంలోనే విద్యారంగం నాశనం అయ్యిందని, వైకాపా ప్రభుత్వ హయాంలో ఈసెట్ కౌన్సిలింగ్ సెప్టెంబర్ 2022,2023లో ఆఖరికి కౌన్సిలింగ్ పూర్తి చేశారన్నారు. గతంలో ఎప్పుడు నిర్వహించారో పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుర్తులేదని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ ఎద్దేవా చేశారు. సోమవారం స్థానిక మదనపల్లె పార్లమెంట్ పార్టీ కార్యాలయం నందు ఆయన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పురి రమేష్ తెలుగు యువత నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసెట్ కౌన్సిలింగ్ నిర్వహణపై విమర్శించడం జగన్ రెడ్డి అజ్ఞానానికి నిదర్శనమని పోలి శివకుమార్ విమర్శిం చారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుగాడిదప్పినవిద్యవ్యవస్థను, చక్కదిద్దుతూ ఉద్యోగ కల్పన శక్తి వంచన లేకుండా ఆయన కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డివ్యాఖ్యలుచేయడం వారికి తగదని హితవు పలికారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ తెలుగుయువతప్రధానకార్యదర్శి అయాబ్, మదనపల్లె తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్,టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి రాజేష్,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు కార్యదర్శి ఉమా శంకర్,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు నిర్మల్ నాయక్,పరిటాల శశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# వెలుగులో అట్టహాసంగా పసుపులేటి శశికుమార్ జన్మదిన వేడుకలు




- దివ్యాంగులు,వృద్ధులకు అన్నవితరణ - సేవాకార్యక్రమాల్లో పాలుపంచుకోవడం గొప్ప అదృష్టం - కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందుగల వెలుగు ప్రత్యేక సంస్థ నందు కురవంక సర్పంచ్ పసుపులేటి తనయుడు పసుపులేటి శశి కుమార్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకు న్నారు.ఇందులోభాగంగావృద్ధులు,దివ్యాంగులైన చిన్నారు ల సమక్షంలో కేక్ కట్ చేసి శశి కుమారుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా చిన్నారులు,వృద్ధుల కు అన్నవితరణ నిర్వహించారు.ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచుగా అటు ప్రజాసమస్యలను పరిష్కరిస్తూ మరో వైపు సమాజ సేవా కార్యక్రమాలలో పసుపులేటి చలపతి తనవంతు పాత్ర పోషిస్తున్నారని కొనియా డారు.నిత్యం ప్రజల్లో ఉంటూ,ఎల్లప్పుడూ ప్రజలకు సేవ చేస్తూ,పేద ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో ముందుకు సాగడం ప్రశంసనీయమన్నారు. ఆయన కుమారుడు పసుపులేటి శశి కుమార్ జన్మదిన వేడుకలు వెలుగు సంస్థలో జరుపుకోవడం శుభ పరిణామ మన్నారు.ఆ భగవంతుడిఆశీస్సులతో పసుపులేటి శశికుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని, భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆకాంక్షిం చారు.అనంతరం పసుపులేటి చలపతి మాట్లాడు తూ తన కుమారుడు శశి కుమార్ జన్మదిన వేడుకలు వృద్ధులు, దివ్యాంగులైన చిన్నారులతో కలిసి జరుపుకో వడం చాలా సంతోషకరమన్నారు.ఇకమీదట మా కుటుంబంలోని వారి పుట్టినరోజు వేడుకలను వెలుగు సంస్థలో నిర్వహిస్తామని, భవిష్యత్తులో సంస్థ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.అలాగే తన కుమారుడుని



అందరూమన స్ఫూర్తిగా ఆశీర్వదిం చాలని,తనని ఎలాగైతే ప్రేమగా,ఆప్యాయంగా ప్రజలం దరూ ఆదరిస్తున్నారో,తన కుమారుడిపై సైతం అదే ప్రేమ,ఆప్యాయతని అం దించి ఆదరించాలని కోరారు. అదేవిధంగా వెలుగు సంస్థ ద్వారా దివ్యాంగులు, వృద్ధుల ఆలనా పాలనా చూస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని కొని యాడారు. తన కుమారుడు పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేసినప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాన న్నారు. కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపల్‌లీనా కుమారి,పాత్రికేయులుశివారెడ్డి,వివిరాజు,నక్కింటి రవీం ద్ర,రామశేషు,ఈశ్వర్‌రెడ్డి,విజయ్,మణికుమార్, ప్రణీత్, బీవైఎస్ పునీత్,రెడ్డి, చిరంజీవి, హరికృష్ణ, శశి, వినయ్, కార్తీక్, నాని, వెంకటేష్, సంతోష్,రాజు పాల్గొన్నారు.

## ప్రతి ఉపాధ్యాయుడు పదవీ విరమణ తప్పనిసరి : ఎంఈఓ అరుణ



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ప్రతి ఉపాధ్యాయుడు విధి నిర్వహణలో బదిలీతప్పనిసరిఅని మండల విద్యాశాఖ అధికారి-2 అరుణ తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం మాధవరం-1 వెంకటేశ్వరపురం, భాకరాపేట గ్రామాల్లో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో విధులు నిర్వహిస్తున్న హెడ్మాస్టర్లు, శ్రీరాములు సి సుధాకర్, భాకరాపేట జడ్పీ హైస్కూల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు, నాగిరెడ్డి సోమవారం ఉద్యోగ పదవి విరమణ చేశారు ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిద్ధవటం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యాశాఖ అధికారి-2 అరుణ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులు 62 సం, ఉద్యోగ పదవీ విరమణ తప్పనిసరి అని హెడ్మాస్టర్ శ్రీరాములు స్కూల్ అభివృద్ధి కోసం ఆయన తన సొంత నిధులు, విద్యార్థులకు ఆటస్థలం, మరియు డెస్కులు సమకూర్చడం అభినందకరమని ఇంత పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు స్వచ్ఛందంగా వచ్చి ఆయనకు సత్కరించడం విద్యా వ్యవస్థకే వన్నెతెచ్చాడని తెలిపారు విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో అట్లూరు ఎంఈఓ, విలియంబాబు రిటైర్డ్ ఎంఈఓ శంకరయ్య విద్యా కమిటీ చైర్మన్లు నాగార్జున, బండి ఓబులేసు, మాజీ చైర్మన్ మునిస్వామి జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు పలువురు ప్రజాప్రతినిధులు పలు మండలాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



## పేద విద్యార్థులకు అభ్యసన సామాగ్రిని పంపిణీ చేసిన లైన్స్ క్లబ్ ప్రతినిధులు




**రామాపురం మేజర్ న్యూస్:** మండలంలోని హసనాపురం పంచాయతీ వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాయచోటి లైన్స్ క్లబ్ అధ్యక్షుడుశివారెడ్డిఆర్థికసహాయంతో సోమ వారం నోటు పుస్తకాలు పెన్సిల్లు పెన్నులు స్కేల్స్‌రబ్బర్లుపంపిణీచేశారు ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ25పేద విద్యార్థులకు అభ్యసన సామాగ్రిని పంపిణీ చేయడం సంతోషాన్ని ఇస్తుందన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంగల్ రెడ్డిమాట్లాడు తూ మారుమూల గ్రామంలోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాయచోటి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శివారెడ్డి అభ్యసన సామాగ్రిని వితరణ చేయడం సంతోషంగా ఉందన్నారుకార్యక్రమంలోలైన్స్‌క్లబ్ రాయ చోటికార్యదర్శిషేక్‌ఇందాద్ అహ్మద్ ఆవటాల వెంకట్రామిరెడ్డిపాఠశాలసహాయక ఉపాధ్యా యుడు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## గొప్ప మనసు చాటుకున్న జీవదయ గ్రూపు సభ్యులు

- చైతన్య సంస్థ చిన్నారులకు యూనిఫామ్ వితరణ






**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ఆశ్రయం పొందుతూ చదువుతున్న పిల్లలకు జీవదయ గ్రూపు సభ్యులు రూ.33 వేలు విలువగల 70 జతల యూనిఫాంను సోమ వారం సంస్థ నందు వితరణగా అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితారాణి మాట్లాడుతూ రాజస్థానీ, మార్వాడి కుటుంబ సభ్యులు మదనపల్లెలో వచ్చి నివాసం వుంటూ వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్నారన్నారు.అందులో తమకు వచ్చిన లాభాలలో కొంత భాగం సేవ కార్యక్రమాల కోసం పొదుపు చేస్తూ,చైతన్య స్వచ్ఛం ద సేవా సంస్థలోని అవసరాలను గుర్తించి పిల్లలకు సహకరిస్తుం టున్నారన్నారు.సొంత లాభం కొంత మానుకొని తోటివారికి తోడ్ప డవోయ్ అని జీవదాయ గ్రూపు సభ్యులు పిల్లలకు 70 జతల స్కూల్ యూనిఫామ్ అందించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం జీవదయ గ్రూపు సభ్యులు మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్నసేవలు,నిరాధరణకుగురైనపిల్లలపట్లవారికున్న అంకితభావం, వృద్ధులను పోషిస్తున్న విధానం మాలో స్ఫూర్తి నింపిందన్నారు. అందుకనే ప్రతి ఏడాది మాకు వచ్చిన లాభాలలో కొంత భాగం చైతన్యసంస్థలోఆశ్రయంపొందుతున్న పిల్లల అవసరాలకు అందిస్తున్నా మన్నారు.భవిష్యత్తులో సహాయ,సహకారాలు కొనసాగిస్తామన్నారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ జీవదయ గ్రూప్ సభ్యులకి జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పప్పులేటి ఓబులమ్మ పార్థివ దేహానికి నివాళిఅర్పించిన చమర్తి

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** సోమవారం ఒంటిమిట్ట మండలం నందు పర్యటిస్తూ ఆమె మరణ వార్త ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకుల ద్వారా సమా చారం తెలుసుకుని అక్కడకు చేరుకొని పప్పులేటి ఓబులమ్మ పార్థివదేహానికి పూల మాలవేసి నివాళి అర్పించడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యంగా ఉం డా లని అంతేకాకుండా వారి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసిం హారెడ్డి, ఏ వన్ కాంట్రాక్టర్ రమణ, టిడిపి నాయకులుబొబ్బిలిరాయుడు,శివారెడ్డి, హరి నాథ్‌రెడ్డి,శ్రీహరి,శ్రీనివాసరాజు,మధు సూద న్, సుబ్రహ్మణ్యం, పలువురు టిడిపి ముఖ్య నాయకులుకార్యకర్తలుపాల్గొనడం జరిగినది.



# ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలి



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణం మున్సిపల్ కమిషనర్ కు మరియు ఎమ్మార్వో కి సమ్మె నోటీసును సోమవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్ ఇవ్వడం జరిగినది ఆయన మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కొరకు రేపు నెల 9వ తేదీన కార్మిక సంఘాల పిలుపుమేరకు సభలో పాల్గొంటాం మేము అందరం కూడా డ్యూటీలకు ఆరోజు రాలేమని మేము మీకు నోటీసు ద్వారా తెలియపరుస్తున్నాం అని అన్నారు అలాగే కనీస వేతనం 26,000 అమలు చేయాలా ప్రభుత్వ రంగ సమస్యల ను కాపాడాలా ప్రవేటికలను రద్దు చేయాలా లేబర్ కోడ్ చట్టాన్ని రద్దు చేయాలా ఈ డిమాండ్ల పరిష్కారం కొరకు సమ్మె చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడుచిట్వేల్‌రవికుమార్‌మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమణ లక్ష్మీదేవి ప్రసాదు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర విఆర్‌ఏ సంఘం నాయకులు శంకర్ సుబ్రమణ్యం రమణయ్య భాష తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ చేసిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వై వెంకటరెడ్డి సోమవారం పదవి విరమణ చేశారు. ఈయన గత 12 సంవత్సరాలుగా ఇక్కడే ప్రిన్సిపల్‌గా పనిచేశారు. ప్రతి దినం చిన్నగొట్టిగల్లు నుండి వచ్చి పోతుండేవారు. గత 12 సంవత్సరాలుగా ఇతనికి బదిలీలు వచ్చినప్పటికీ రాజకీయ నాయకుల అండదండలతో ఇక్కడే ప్రిన్సిపాల్ గా కొనసాగారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని తోటి ఉపాధ్యాయులు తెలిపారు. అయితే 12 సంవత్సరాలుగా కళాశాల అభివృద్ధికి ఎలాంటి చొరవ చూపలేదు. విద్యార్థుల పట్ల అసభ్యకరంగా మాట్లాడేవారు, అధ్యాపకులు పట్ల కూడా వారికి మర్యాద ఇవ్వకుండా ఇష్టానుసారం మాట్లాడేవారు, ఇతని బదిలీ కై చాలా మంది ప్రయత్నాలు చేశారు. కానీ చివరకు పదవి విరమణ పొందడంతో అందరూ సంతోషించారు.

# మంగంపేట సమస్యలు పరిష్కరించండి

సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన తల్లం భరత్ కుమార్ రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లె మండలం మంగంపేట కాపుపల్లె హరిజనవాడ అరుంధతివాడ అగ్రహారం గ్రామాల సమస్యలు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ నిధియా దేవికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాయలసీమ జోనల్ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లం భరత్ కుమార్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాలుగు గ్రామాల ప్రజలు రేషన్ కొరకు పడుతున్న ఇబ్బందుల గురించి ఆమెకు వివరించారుఅనంతరంపలుసమస్యల పరిష్కారం పై సబ్ కలెక్టర్ తో చర్చించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు గల్లా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# మహా న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఆదివారం కొంతమంది తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన అల్లరి మూకలు ఒక్కసారిగా కార్యాలయాన్ని, సిబ్బంది పట్ల దాడికి పాల్పడడం పిరికిపందల చర్య అని రైల్వేకోడూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ మీడియా విలేకర్లు అన్నారు. సోమవారం స్థానిక టోల్గేట్ లోని గాంధీ విగ్రహం వద్ద వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియాల పట్ల రాజకీయ పార్టీల నాయకులు విధే య తను చూపించాలని ,అలాకాకుండా భౌతిక దాడులకు దిగడం సరైన పద్ధతి కాదని వారు అన్నారు. మీడియా అనేది స్వేచ్ఛ యుతంగా ఉంటుందని అలా పూర్తిస్థాయిలో కార్యాలయం పైనే దాడికి దిగడం సిగ్గుమాలిన విషయమని వారు అన్నారు. భవిష్యత్తులో ఎటువంటి దాడులు మీడియాపై జరగనీయకుండా కఠిన చర్యలు తీసు కోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. అనంతరం రైల్వే కోడూరు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మానస కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సుగవాసి రాజా, ముక్కర వేణు గోపాల్ చౌదరి, వంకర సుబ్రహ్మణ్యం, ఆంజనేయరాజు, భాస్కర్ రాజు, సునీల్, నార్ల వెంకటేశ్వర్లు, బైసానికిరణ్, బాలాజీ ,పులి వెంకటేష్ తో పాటు టీవీ9 రమేష్ టీవీ ఫైవ్ పంద్రా ప్రసాద్, ఇర్ఫాన్ పఠాన్ మీడియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# కొర్లకుంటలో నిరుపేదలకు భూములను ఇవ్వాలి



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం తెలిపి తహసిల్దార్ యామిని రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ డిహెచ్‌పిఎస్ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి మోడీ శివయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొర్లకుంట పంచాయతీలో ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ నిరుపేదలు అయినటువంటి వంద కుటుంబాల వారు భూమిలేని నిరుపేదలు ఉన్నారు. వారికి వారి గ్రామ పక్కనే కొర్లకుంట పంచాయతీ రెవెన్యూ సర్వేనెంబర్ 249/1లో 172 ఎకరాల భూమి ఉన్నది. సదరు భూమిని సర్వే చేసి గ్రామస్తులకు కేటాయించి జరగబోయే ఎనిమిదో విడత భూ పంపిణీ కార్యక్రమంలో పట్టాలు మంజూరు చేయాలని అన్నారు. గతంలో ఉన్న తాసిల్దార్లకు ఎన్నోమార్లు వినతి పత్రాలు అందజేసిన కూడా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. అందువలన సోమవారం ఓబులవారిపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట గ్రామ ప్రజలతో నిరసనను తెలిపి తాసిల్దార్ యామిని రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. తహశీల్దార్ స్పందించి వెంటనే సర్వే చేసి బౌండరీ ఏర్పాటు చేసి తొందర్లో భూమిని సబ్ డివిజన్ చేసి జరగబోయే భూ పంపిణీ కార్యక్రమం లో పట్టాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అలా లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, రాజేశ్వరమ్మ వాణి ఎస్ వెంకటమ్మ సి లక్ష్మి పి యాచలమ్మ తదితరులు పాల్గొన్నారు

# మహాన్యూస్ కార్యాలయంపై దాడి దుర్మార్గపు చర్య

– తీవ్రంగా ఖండించిన ది మదనపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు – మీడియా ప్రతినిధులపై దాడులు అరికట్టాలని విజ్ఞప్తి




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని మహాన్యూస్ కార్యాలయంపై బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు దాడి చేయడం హేయమైన చర్య అని ది మదనపల్లి ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది.సోమవారం ది మదనపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు అధ్యక్షులు నక్కింటి రవీంద్ర ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న మహాన్యూస్ కార్యాలయంపై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విఘాతమన్నారు.సమాజంలో నాలుగవ స్తంభంగా కొనసాగుతున్న ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియాలపై దాడిచేయడం అంటేనే మీడియా స్వేచ్ఛను హరించడమే అవుతుందన్నారు.బిఆర్ఎస్ పార్టీకి చెందిన అల్లరి మూకలు మహాన్యూస్ కార్యాలయంపై రాళ్లు కట్టెలతో దాడికి పాల్పడి కంప్యూటర్లు,అద్దాలు ధ్వంసం చేసి,దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండించారు.అనంతరం ఉపాధ్యక్షులునానాబాల కుమార్,సంయుక్త కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి,కార్యవర్గ సభ్యుడు అశోక్ కుమార్లు మాట్లాడుతూ మీడియాపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యంపైన దాడి చేయడమేన న్నారు.పాత్రికేయులపైన,మీడియాకార్యాలయాలపైన దాడులు సమర్ధనీయం కాదన్నారు. మీడియా ప్రతినిధులపై దాడులను అరికట్టడానికి కేంద్ర ప్రత్యేక చట్టం తీసుకురావాలని,ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ది మదనపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు బి.శ్రీనివాసులు రెడ్డి,లక్ష్మి పతి,ప్రణీత్, విజయ్,మణి కుమార్,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమరణ నిరాహార దీక్షలు చేపడతాం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద యానాదిపల్లి, కే బుడుగుంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలలో నివసిస్తున్న దళితులు భారీ ఎత్తున రెవెన్యూ కార్యాలయం ఎదుట ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పందు గోల మణి హాజరైన సందర్భంగా మాట్లాడుతూ యానాది పల్లి గ్రామపంచాయతీలో అగ్రవర్ణాల వారు రెవెన్యూ అధికారులకు ముడుపులిచ్చి వందలాది ఎకరాలు ఆక్రమించి అనుభవిస్తుంటే, భూకబ్జాదారులు ఇచ్చిన ముడుపులు తీసుకొని రెవెన్యూ యంత్రాంగం గుడ్లప్పగించుకొని చూస్తూ ఉండడం రెవెన్యూ యంత్రాంగానికే సిగ్గుచేటని ఆయన రెవెన్యూ అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేద దళిత గిరిజనులకు 7 విడతలో భూ పంపిణీ కార్యక్రమం చేపట్టి వేలాదిమంది నిరుపేద దళిత గిరిజనులకు అండగా నిలిచాడని ఆయన కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో తర్వాత వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గానీ, టిడిపి ప్రభుత్వం కానీ ఎక్కడ నిరుపేదలకు రెవెన్యూ అధికారులు భూ పంపిణీ కార్యక్రమం చేపట్టిన దాఖలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యానాదిపల్లి గ్రామపంచాయతీలో నారాయణరెడ్డి లాంటి అనేక మంది రాజకీయ బడా నాయకుడు కొంతమంది రాజకీయ నాయకులను పెత్తందారులను అడ్డం పెట్టుకొని నిరుపేదలకు దక్కవలసిన ప్రభుత్వ భూములను వందల ఎకరాలు ఆక్రమించి అనుభవిస్తుంటే రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తుందని ఆయన సూటిగా ప్రశ్నించారు. తక్షణమేయానాదిపల్లి గ్రామపంచాయతీలో నారాయణరెడ్డి ఆక్రమించిన ప్రభుత్వ భూములను స్వాధీనం పరుచుకొని నిరుపేద దళితులకు ఆ భూములను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆమరణ నిరహార దీక్ష వచ్చే నెలలో చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సంఘం బికేఎంయు నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య, ఉపాధ్యక్షులు వెంకటరమణ, ట్రెజరర్ కే వెంకటరమణ యానాది పల్లి అరుంధతి వాడ నివాసులు, సమతా నగర్ నివాసులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## ముస్లింల శ్రేయస్సుకు నాడు వైయస్సార్,నేడు జగనన్న కృషి అమోఘం

– వైకాపా రాష్ట్ర మైనారిటీ సదస్సులో నిస్సార్ అహమ్మద్ వ్యాఖ్యలు





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ముస్లిం వ్యక్తి సిఎంగా వున్నా ముస్లింలకు ఇంతా సాయం చేసే వారు కాదేమోనని,అంత కంటే ఎక్కవే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయన తనయుడుగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఏ నాయకుడు చేయని విధంగా ముస్లింలకు అండగా నిలిచారని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.తాడేపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జరిగిన రాష్ట్రస్దాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లింల సమావేశంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డి,మాజీ డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, సీనియర్ ముస్లిం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ దేశంలో ముస్లింల కోసం ఏ రాజకీయ పార్టీ,ఏ నాయకుడు చేయని విధంగా అన్నివిధాల అండగా నిలచిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కితాబునిచ్చారు.దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు అన్నిరంగాలలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి ముస్లింల అభివృద్ధికి దోహదం చేశాడని వెల్లడించారు.తండ్రికి తగిన తనయుడుగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి వున్న ఐదు సంవత్సరాలలో ముస్లింలకు అన్నింటా అండగా నిలవడం జరిగిందన్నారు.డిప్యూటీ సిఎం పదవీ ముస్లింలకు కేటాయించడమే కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్,డిప్యూటీ మేయర్,మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, మండల పరిషత్ అధ్యక్షులు,సర్పంచ్ పదవులు ఇవ్వడం జరిగిందని వివరించారు.మరోవైపుముస్లిం పవిత్ర మైన హజ్ యాత్రకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలియజేశారు.ముస్లింలకు ఆర్థికంగా ఆదుకోవడాని రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు.ముస్లింలు ఐక్యతగా మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలచి జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సజ్జల రామకృష్ణా రెడ్డి,అప్పిరెడ్డి,ఖాదర్ బాషా, అంజాద్ బాషా,ఇక్బాల్ సాహెబ్,ఎమ్మెల్సీ గౌసుల్ ఆజం,రుహుల్లా,హబీబుల్లా,ఎ స్.ఏ.కరీముల్లా,హరున్ బాషా,యూనస్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

సారా రహిత గ్రామాలుగా వడ్డిపల్లి, రోళ్లమడుగు – ప్రజలకు అవగాహన కల్పించిన ఎక్సైజ్ శాఖ అధికారులు






**రాజంపేట,మేజర్‌న్యూస్:** చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పుల్లంపేట మండలం వత్తలూరు పంచాయతీ వడ్డిపల్లి గ్రామస్తులకు, రాజంపేట మండలం రోళ్ల మడుగు గ్రామస్తులకు ఎక్సైజ్ శాఖ అధికారులు సూచించారు. సోమవారం ఆ గ్రామాలలో పర్యటించిన అధికారులు ప్రజలకు తగు సూచనలు సలహాలు అందించి, సారా రహిత గ్రామాలుగా వడ్డిపల్లి, రోళ్ళమడగు ఉండాలని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మల్లిక మాట్లాడుతూ రెండు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలతో చర్చించి, కమిటీలను ఏర్పాటు చేసి సారా రహిత గ్రామాలుగా అందరి ఆమోదంతో చర్యలు తీసుకోవడం జరిగిందని, భవిష్యత్తులో ఈ గ్రామాలలో సారా అనే మాటే వినపడకూడదని ఆమె తెలియజేశారు. జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు సారాకు అడ్డాగా ఉన్న గ్రామాల పై ప్రత్యేక చర్యలు తీసుకొని అలాంటి గ్రామాలన్నిటిని సారా రహిత గ్రామాలుగా తయారు చేసి, ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దేందుకు అధికారులతో ప్రజలు కలిసి నడవాలని ఆమె తెలియజేశారు.

## రైటింగ్ బుక్స్ వితరణ చేసిన పూర్వ విద్యార్థి

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన భారత్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పూర్వపు విద్యార్థి ఫయాజ్ పాఠశాలలో చదువుతున్న పది మంది విద్యార్థులకు రైటింగ్ బుక్స్,పెన్నులు వితరణ చేశారు.సోమవారం పాఠశాల డైరెక్టర్‌శ్రీనివాసులతోకలిసివీటిని విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికితనవంతుసహకారం అందించాలనే ఉద్దేశంతో రైటింగ్ బుక్స్,పెన్నులు అందజేయడం జరిగిందన్నారు.విద్యార్థులు పట్టుదల,క్రమశిక్షణతోచదివిఉన్నత శిఖరాలనుఅధిరోహించాలనిఆకాంక్షించారు. అనంతరంపాఠశాలడైరెక్టర్‌శ్రీనివాసులు మాట్లాడుతూపాఠశాల అభివృద్ధికి పూర్వపు విద్యార్థులు సహకరించడం అభినందనీయమన్నారు.



# హార్సిలీహిల్స్ భూములను కాపాడండి

– రాందేవ్ బాబాకు పర్యాటక కేంద్రంలో ఆశ్రయమివ్వడం తగునా...! – సబ్ కలెక్టరుకి సిపిఐ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపణ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పేదల ఊటీగా పేరుగాంచిన ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ భూములను రాందేవ్ బాబాకి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ,కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ రాందేవ్ బాబాకి హార్సిలీహిల్స్ కొండపైన స్థలం కేటాయించలేదని ఏపీ టూరిజంలో కొంతమేరకు బిల్డింగులు బాబాకి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని,అందులో భాగంగానే రాందేవ్ బాబా హార్సిలీహిల్స్ పర్యటనకు వచ్చి పరిశీలన చేసుకుని వెళ్లారని స్వయాన మదనపల్లి సబ్ కలెక్టర్ చెప్పారని వారన్నారు.ఒక మతానికి ప్రాతినిధ్యం వహించే వ్యక్తికి,అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి,యోగా అనే ముసుగు కప్పి పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు ఆశ్రయం కల్పించడం వెనుక రాజకీయ కుట్ర ఉందన్నారు.అనంతరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ మదనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్.జె.వెంకటేష్ వామపక్ష పార్టీలు ఇతర కొన్ని రాజకీయ పార్టీలు అభివృద్ధిని అడ్డుకుంటాయని, అనుచిత వ్యాఖ్యలు చేశారని,ఆర్.జె.వెంకటేష్ అభివృద్ధికి, దోపిడీకి తేడా తెలియలేదని,అధికార మత్తులో నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు.కమ్యూనిస్టులు అభివృద్ధిని, ఉన్నతమైన సమాజ నిర్మాణాన్ని కోరుకునే గొప్ప సైదాంతిక పునాదులు,అవగాహన కలిగిన వ్యక్తులని, కమ్యూనిస్టులు ఎప్పుడు వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వరని,సమాజ అభివృద్ధి,సమ సమాజ నిర్మాణాన్ని కోరుకునే వాళ్ళని అన్నారు.పేదల ఊటీగా పేరుగాంచిన హార్సిలీహిల్స్ ని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న రాందేవ్ బాబాకి ఇవ్వడం ఎలా అభివృద్ధి అవుతుందని, యోగాసెంటర్‌నిర్మిస్తేబాబాకు ఆశ్రయం దొరుకుతుందేతప్ప ప్రజలకు ఏమి ఉపయోగమన్నారు.ఈ ప్రాంతం అభివృద్ధిపైన చిత్తశుద్ధి ఉంటే,హంద్రీ–నీవాను పూర్తి చేస్తే లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుం దని,మదనపల్లి చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ పూర్తి చేస్తే మదనపల్లి పట్టణానికి తాగునీరు అందుతుందని,కడప నుండి మదనపల్లి మీదుగా బెంగళూరుకు రైల్వే లైన్ నిర్మాణం చేస్తే వాణిజ్య వ్యాపారాలు పెరుగుతాయని,ఈ ప్రాంతంలో టమోటా ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రైతులకి పంటకు గిట్టుబాటు ధర దొరుకుతుందని, కమ్యూనిస్టులు కోరుకునే అభివృద్ధి ఇది అన్నారు.బాబాలకు ప్రభుత్వ భూమిని ఇచ్చి అభివృద్ధి అంటే ఒప్పుకోవడానికి మేమేమి టిడిపి కార్యకర్తలు కాదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జక్కల వెంకటేష్,మాధవ్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

రెడ్డియ్యరెడ్డి సేవలు ఆదర్శనీయం ✦ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం ✦ ఎన్‌టిఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరాజు



**సంబేపల్లి మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు తెలిపారు. సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉదయం పదవీ విరమణ చెందిన రెడ్డయ్య రెడ్డికి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడే సమాజంలో వారికి గుర్తింపు లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు ఉత్తమ బోధన చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. గణిత ఉపాధ్యాయులుగా రెడ్డయ్య రెడ్డి అందించిన సేవలు పలువురికి ఆదర్శనీయమని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమన్నారు. రెడ్డయ్య రెడ్డి తమ శేష జీవితాన్ని మనవడు, మనమరాళ్లతో సంతోషంగా ఆరోగ్యంగా గడపాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆయనకు బంగారు ఉంగరాన్ని బహూకరించారు. అనంతరం దుశ్యాలువులతోనూ, పూలమాలలతో ఆయనను ఘనంగాసత్కరించారు. ఈకార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ, డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, అపస్ నాయకులు నరసింహులు, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, విద్యా కమిటీ చైర్మన్ రెడ్డి రాణి, ఎన్ఆర్ఐ శశి భూషణ్ రాజు, జిల్లా సైన్స్ ఆఫీసర్ మార్ల ఓబుల్ రెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ వాసుదేవ రెడ్డి, డిసిఈబి సెక్రటరీ నాగముని రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సింగల్ విండో అధ్యక్షులుగా నల్లారి చంద్ర కుమార్ రెడ్డి



**కలికిరి మేజర్‌న్యూస్:** సింగల్ విండో అధ్య క్షులుగా టిడిపి సీనియర్ నాయకులు నల్లారి చంద్రకుమార్ రెడ్డి నియమితుల య్యారు. తెలుగుదేశంపార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు అధ్యక్షులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన గతంలో కలికిరి పంచాయతీ సర్పంచ్ గాపనిచేసిన అనుభవం ఉండటంతో ఈ పదవి ఆయనకు వరించింది. ఆయన నియామకం పట్ల తెలుగు దేశం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా మండల టిడిపి అధ్యక్షుడునిజాముద్దీన్ఆధ్వర్యంలో నాయకులు కార్య కర్తలు ఆయనకు పూలమాల వేసి దుశ్యాలవతో ఘనంగా సన్మానం చేశారు. టిడిపి మండల ఉపాధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, నల్లారిలక్ష్మీకర్‌రెడ్డి, పివెంకటరెడ్డి,మాజీ ఎంపీపీనాగ భూషణంరెడ్డి, దినకర్,పాలెం కృష్ణయ్య, చంద్ర మేస్త్రి,వైజాగ్ భాష, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రారంభమైన మురికి కాలువ నిర్మాణం

నేటి దినపత్రిక సూర్య ఎఫెక్ట్



**పీలేరు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన పీలేరు పట్టణం ఆర్టీసీ బస్టాండు సమీపంలో జాతీయ రహదారి అనుకొని ఉన్న మురికినీటి కాలువ నిర్మాణ పనిని గుత్తేదారులు ఇనుప కడ్డీలు అమర్చి రెండు రోజులుగా ప్రారంభించి పనులు చేస్తున్నారు. ఈ ప్రాంత అంతా వ్యాపార కూడలిగా ఉంది. అన్ని రకాల వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయి. ఈ కాలవ అనుకుని 10 ఆర్టీసీ దుకాణాలు సముదాయం ఉన్నది. ఆరు నెలలకు మునుపు కాలువ నిర్మాణం చేస్తామని తవ్వేసి నిర్మాణం చేయకుండా వదిలేశారు. వ్యాపారస్తులు కొను గోలుదారులు కు మధ్య తవ్వి వదిలేసిన మురికి నీటి కాలువ ఉండడంతో వారు ఇబ్బందులు పడ్డారు. ఇదే ప్రాంతంలో ఆటో కార్మికులకు కేటాయించిన ఆటో స్టాండ్ ఉండడంతో ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు కూడా ఇబ్బందులు పడ్డారు. నిర్మాణం గురించి మరిచారు. కాలవను త్రవ్వారు నిర్మాణం మరిచారు. అనే శీర్షికతో గత నెల 26వ తేదీన నేటి దినపత్రిక సూర్య ప్రచురించినది. ఈ వార్తకు స్పందించిన అధికారులు మురికి నీటి కాలువ నిర్మాణ పనులు ప్రారంభించారు. వ్యాపారస్తులుకొనుగోలుదారులు వార్త ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మల్లయ్య కొండ..



**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపం లోని మల్లయ్య కొండ శివాలయం సోమవారం వందలాదిభక్తులతో కిటకిటలాడింది. ఉదయం మహాశివునికి ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వాములు ప్రత్యేక పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూరహారతులు సమర్పించారు. భక్తులు మహా శివుని దర్శనంతోపాటుకొండపై వెలసినగౌరీమాతఆలయం, వీరన్నగెవి,నిచ్చెనకొండ, భగీరథి, ఎలకతీర్థం తో పాటు వెలుగు మల్లమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు టెంపుల్ రికార్డ్ అసిస్టెంట్ కొండ కిట్ట సిబ్బంది సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కొటాల సంత తోపు సమీపంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణం లోనిదేవతామూర్తులకు సోమవారం ఆలయ ధర్మకర్తలు అల్లూరి మంజునాథ స్వామి, శ్రీలత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని కాశీ విశ్వేశ్వర స్వామి, వినాయక స్వామి, విరూపాక్షమ్మ, నందీశ్వరుడు, ఆంజనేయ స్వామి విగ్రహాలకు ప్రత్యేక పుష్పాలంకరణ, ప్రత్యేకపూజలు,అర్చనలు, అభిషేకాలు,ఆకుపూజ, ధూప దీప నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమానికి కొట్టాల పంచాయతీ లోని మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సూపర్వైజర్ మంజుల కుమారి సేవలు వెలకట్టలేనివి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, బి.కొత్తకోట ఐసిడిఎస్ ప్రాజెక్టులో సూపర్వైజరుగా విధులు నిర్వహిస్తున్న బి.మంజుల కుమారి సోమవారం పదవీ విరమణపొందారు. ఈనేపథ్యంలోసిడిపిఓభాగ్యమ్మ ఆధ్వర్యంలో మందుల కుమారిని ఘనంగా సన్మానించి, ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూప్రతి ఉద్యోగి ఏదో ఒక రోజు పదవీ విరమణ పొందాల్సిందేనన్నారు. మంజులకుమారిఐసీడీఎస్ సూపర్వైజరుగావిశేషమైనసేవలు,ఆమెసేవలుఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. ఆశేషజీవితంకుటుంబసభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షిం చారు. తంబళ్లపల్లి మదనపల్లి, బి. కొత్తకోట సిడిపిఓలు సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.


## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి

నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664